
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్

సోమవారం
20 అక్టోబర్ 2025

పేజీలు : 10


Follow :









# యమ పాశాలుగా...

## ఇంటిపై వైర్లు.. భయాందోళనలో ప్రజలు



**ఉర్కొండ అక్టోబర్ 19, (జనం సాక్షి)** నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలంలోని జకినాలపల్లి గ్రామ వాసులకు ఇళ్లపై విద్యుత్ లైన్లు వణుకు పుట్టిస్తున్నాయి. చెట్ల కొమ్మలు పడి విద్యుత్ తీగలు ఇళ్లపై ఉండడంతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని భయాందోళన చెందుతున్నారు. ముఖ్యంగా గ్రామంలోని చాలా చోట్ల ఇంటిపై నుంచి విద్యుత్ తీగలు వెళ్తున్నాయి. అసలే వర్షా కాలం కావడంతో చాలా చాలామంది ఎప్పుడు ఏం జరుగుతుందోనని భయాందోళనలతో ఉన్నారు. పిల్లలు ఆడుకుంటూ ఉంటారని, ఏ క్షణంలో ఏం జరుగుతుందోనని ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రహదారి పక్కనే చెట్ల కొమ్మలు విరిగి విద్యుత్ తీగలు ఇండ్లపై, బాత్రూం గోడలపై వేలాడుతున్నాయి. చేతికి అందెటంత దూరంలో ఉండటంతో ప్రమాదం ఎప్పుడు జరుగుతుందోనని ప్రజలు భయం భయంగా జీవనం గడుపుతున్నారు. ఈ విద్యుత్ తీగలను వెంటనే తొలగించాలని అధికారులకు, ప్రజా ప్రతినిధులకు మొరపెట్టుకుం టున్నారు. జకినాలపల్లి సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అధికారులు మొద్దు నిద్రలో ఉన్నారని, ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎవరికి ఫోన్ చేసినా విద్యుత్ అధికారులు స్పందించరని ప్రజలు, ప్రభుత్వ టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు.

**ఇళ్లపై విద్యుత్తు తీగలను వెంటనే తొలగించాలి**

**- గుండ్లపల్లి సత్యనారాయణ జకినాలపల్లి**



ఇండ్లపై ఉన్న విద్యుత్ తీగల వల్ల ప్రజలు భయాందో ళనకు గురవుతు న్నారు. విద్యు త్ అధికా రులు వెంటనే స్పం దించి విద్యుత్ తీగలను ఇళ్లపై నుంచి తొలగించి ప్రమాదాలు సంభవించక ముందే తీగలను ఇళ్లపై నుండి దూరంగా వేయాలి.






# సురక్షిత దీపావళి జరుపుకోవాలి

**- ఎస్పీ వినీత్**

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 19(జనం సాక్షి):** ప్రజలు సురక్షిత దీపావళి జరుపుకోవాలని ఎస్పీ డాక్టర్ వినీత్ సూచించారు. దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా ప్రమాదరహితంగా జరుపుకునేందుకు ప్రజలకు భద్రతా మార్గదర్శకాలు జారీ చేశారు. అగ్నిప్రమాదాలు, గాయాల శబ్ద కాలుష్యాన్ని నివారించడానికి బాధ్యతాయుతంగా జరుపుకోవాల్సిన అవసరాన్ని తెలిపారు. లైసెన్స్ పొందిన విక్రేతల నుండి మాత్రమే కొనుగోలు చేయాలనీ బహిరంగ ప్రదేశాలలో మాత్రమే కాల్చాలి, మండే పదార్థాలకు దూరంగా సింథటిక్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు ధరించాలన్నారు. పిల్లలు పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పటాకులు కాల్చాలనీ సూచించారు. ఇళ్లలో, టెర్రస్‌లపై లేదా మూసివేసిన ప్రదేశాలలో పటాకులు పేల్చరాదన్నారు. జంతువులు, మనుషుల వైపు పటాకులు విసర వద్దని తెలిపారు.



# కృష్ణ ఆర్టీఓ చెక్ పోస్ట్‌లో అర్ధరాత్రి ఎసిబి దాడులు

**కృష్ణ, అక్టోబర్ 19 (జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కర్ణాటక సరిహద్దు కృష్ణ ఆర్టీఓ చెక్ పోస్ట్ 167లో శనివారం అర్ధరాత్రి నుండి ఉదయం 6 గంటల వరకు దాదాపు 12 మంది ఎసిబి అధికారులు దాడి చేశారు.అప్పుడు డ్యూటీలో ఎంవిఐ ప్రవీణ్ ఇన్ స్పెక్టర్, హెూం గార్డ్ ఫైజల్ ఉన్నారు. ఈ చెక్ పోస్ట్‌లో మితి మీరిన అవినీతి జరుగుతున్నదన్న ఫిర్యాదుతో ఎసిబి అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. అధికారులు చెక్ పోస్ట్‌కు కొంత దూరంలో వాహనాలు నిలిపి కాలినడకన చెక్ పోస్ట్ లోకి ప్రవేశించి లైట్లు ఆఫ్ చేసి టార్చ్ వెలుతురులో తనిఖీలు చేపట్టారు. తనిఖీలో రికార్డులతో, నగదును స్వాధీనం చేసుకున్నారని సమాచారం. ఎసిబి అధికారుల దాడుల విషయాన్ని ఎంవిఐ జిల్లా అధికారి బోధిశ్రీ ధృవీకరించారు. దాడుల సమయంలో డ్యూటీలో ఎంవిఐ ప్రవీణ్ ఉన్నారని పట్టుబడిన నగదు సమాచారం తెలుపలేదని అన్నారు.

# అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ సీజ్..



**కృష్ణ, అక్టోబర్ 19 (జనం సాక్షి):** అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్ ను పోలీసులు సీజ్ చేశారు.ఆదివారం ఉదయం అందాజు 12 గంటల సమయంలో కృష్ణ ఎస్సై సిబ్బంది మండలం పరిధిలోని హిందూపూర్ దగ్గర వెహికల్ చెకింగ్ చేస్తుండగా ఒక టిప్పర్ అనుమానాస్పదంగా తిరుగుతుండగా ఆపి తనిఖీ చేయగా ఆ టిప్పర్ నిండా మట్టి ఉండదని గుర్తించారు. అనుమతులు లేకుండా నడుపుతున్నందున ఆ టిప్పర్ ను స్టేషన్ కు తరలించి, డ్రైవర్ ఓనర్ మద్దూరు వెంకటేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కృష్ణ ఎస్ఐ నవిద్ తెలిపినారు.



# స్వామి వారికి ఉత్సవ మకర తోరణం బహుకరణ

**గట్టు,అక్టోబర్ 19(జనం సాక్షి)**
కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన శ్రీ పాగుంట శ్రీలక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయానికి కేటిదొడ్డి మండల కేంద్రానికి చెందిన టీచర్ గోవింద్ కుటుంబ సభ్యులు ఉత్సవ మకర తోరణం ఆలయ పెద్దలకు అందజేశారు. ఈ సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ పెద్దలు వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో భక్తులు నవీన్ కుమార్, రవిబాబు, వెంకటేష్ కుటుంబ సభ్యులు, ద్వారకానందన్, కుశంక్ చాణిక్య తదితరులు పాల్గొన్నారు.

# డా, బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడిగా గురగాళ్ల కుమ్మయ్య



**రేవల్లి, అక్టోబర్ 19 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని తల్పునూర్ గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్షుడిగా గురగాళ్ల కుమ్మయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన అధ్యక్షులుగా గురగాల కుర్మయ్య, ఉపాధ్యక్షులు: బోడ శ్రీను, ప్రధాన కార్యదర్శి:- బూడిద దేవేందర్,కోశాధికారి:- కేతపల్లి రాజు, సలహాదారులు:- వి. చిన్న రాములు, కుంటి మధు, ప్రచార కార్యదర్శిలు:- బీ. వేణు, కల్మూరి కిరణ్, వీ.రాజేందర్ ఎన్నుకొని కమిటీని పూర్తి చేయబడి, ప్రమాణ స్వీకారం పూర్తి చేసుకుని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం మాజీ అధ్యక్షులు కుంటి మధుకు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు గౌండ్ల ఎల్ల స్వామి, తప్పెట శేఖర్ వడ్డేమాన్ మోగులాల్, గౌండ్ల లక్ష్మణ్, వడ్డేమాన్ రాములు, పైని చందు, ధర్మరాజు పాల్గొన్నారు.

# దీపావళి పండుగ సురక్షితంగా జరుపుకోవాలి

**- దేవాలయ చైర్మన్ నరేందర్**



**జడ్చర్ల, అక్టోబర్ 19 (జనంసాక్షి):** జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు దీపావళి పండుగను సురక్షితంగా, ప్రశాంతంగా, ప్రమాద రహితంగా జరుపుకోవాలని కావేరమ్మపేట శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయ వ్యవస్థాపకులు, వ్యవస్థాపక ధర్మకర్త, చైర్మన్ గోనెల నరేందర్ అన్నారు. ఆదివారం గోనెల నరేందర్ మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గ, పట్టణ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు సమగ్ర భద్రతా నియమాలు పాటిస్తూ అగ్ని ప్రమాదాలు, గాయాలు, శబ్ద కాలుష్యాన్ని నియంత్రిస్తూ బాధ్యతాయుతంగా, జాగ్రత్తగా జరుపుకోవాలని కోరారు. చిన్నపిల్లలు పెద్దల సమక్షంలోనే టపాసులు పేల్చేలా జాగ్రత్తలు తీసుకోవాలని, దీపావళి అంటే చెడుపై మంచి విజయానికి చిహ్నం అని తెలిపారు. పర్యావరణానికి హాని కలిగించే టపకుల వినియోగాన్ని తగ్గించి పర్యావరణ హితమైన గ్రీన్ క్రాకర్స్ ను వాడాలని అదేవిధంగా పిల్లల భద్రతపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి అని సూచించారు.

# ఘనంగా ప్రారంభమైన అంబేద్కర్ ప్రీమియం లీగ్ క్రికెట్ క్రీడలు



**వీపనగండ్ల, అక్టోబర్ 19 (జనం సాక్షి)**
వీపనగండ్ల మండల కేంద్రంలో దీపావళి గంగమ్మ జాతర ఉత్సవాల సందర్భంగా గత రెండు సంవత్సరాల నుండి వీపనగండ్ల ప్రీమియర్ క్రికెట్ లీగ్ క్రీడలు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఆదివారం ప్రారంభమైన లీగ్ క్రికెట్ క్రీడలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోదల బీరయ్య యాదవ్, సీనియర్ నాయకులు ఎస్ రవీందర్ రెడ్డి, భిఆర్ఎస్ సీనియర్ నాయకులు ముంత మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదయ్య, సమీర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ యువకులకు మానసిక ఉల్లాసం కోసం క్రీడలు చాలా అవసరం అని, ఆత్మవిశ్వాసంతో ఆటలు ఆడి గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలని సలహా ఇచ్చారు. ప్రస్తుతం కాలంలో యువత చరవాణి, డ్రగ్స్ చెడు అలవాట్లకు బానిస అవుతున్న సమయంలో క్రీడలు యువతకు ఆరోగ్యపరంగా అవసరమని అన్నారు.

ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక పురావస్తు సాంస్కృతిక మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ క్రీడా ప్రాంగణాన్ని తన సొంత డబ్బులతో కొనుగోలు చేసి గ్రామ పంచాయతీకి అప్పగించడం, క్రీడాకారులు అందరూ కలిసిమెలిసి జట్టుగా ఏర్పడి క్రీడా స్థలాన్ని ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమని అన్నారు. స్నేహ పూర్వక వాతావరణం లో క్రీడలు ఆడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మీసాల నాగరాజు, పాము రాజశేఖర్, అంబేద్కర్ ప్రీమియం లీగ్ క్రికెట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు బిజెపిలోనే ఉంటా..

యోగి ఆదిత్యనాథ్ కుటుంబీకులు సాధారణ జీవితం గడుపుతున్నారని స్థానిక ఎన్నికల్లో మా తండ్రి గారిని నిలబెట్టమని జిల్లా బిజెపి నాయకులు అడగడం జరిగిందని కానీ నా లక్ష్యం నా సిద్ధాంతం ప్రకారం వయసు మీద పడిన మా తండ్రిని నిలబెట్టే అవకాశం లేదని తేల్చి చెప్పి తప్పకుండా గోపాల్పేటలో బిజెపి అభ్యర్థిని జడ్పిటిసి గెలిపించి చూపెడదామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నా ఒంట్లో చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కంటంలో ప్రాణం ఉన్నంతవరకు బిజెపి పార్టీని కాషాయ కండువాను విడిచిపెట్టే అవకాశం లేదని అన్ని వర్గాలను ఏకం చేసి వనపర్తి కాదు ఉమ్మడి జిల్లాలోని 14 నియోజకవర్గాల్లో బిజెపి జెండా ఎగురవేయడం లక్ష్యంగా పెట్టుకున్నానని అవసరమైతే రెండు మూడు పర్యాయాలు పోటీ చేయకుండా పార్టీ సేవ చేస్తానని అచ్చంపేట నియోజకవర్గంలో కేటీఆర్ మీటింగ్ పెడితే అక్కడ నాయకులు మాలో ఒకరిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తారని ఆశపడ్డారని కానీ డబ్బున్న ఒక పక్క నియోజకవర్గ నాయకుడిని అచ్చంపేటకు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించి వారి ఆశలపై నీళ్లు చల్లారని గువ్వల బాలరాజ్ తప్పు చేసి ఉంటే ఆ సమావేశంలో కేటీఆర్ ఒక్క మాట కూడా అనలేదని గువ్వల బాలరాజ్ క్యారెక్టర్ ఎలాంటిదో ఇప్పటికైనా నా పైన విమర్శ చేస్తున్న నాయకులు తెలుసుకోవాలని పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే దైవభక్తి జాతీయ భవన్ కలిగిన నేను బిజెపిలో పార్టీలో చేరడం జరిగిందని 24 గంటలు ఏ క్షణమైనా ఫోను చేస్తే లేదా ఆపదని తెలిస్తే క్షణమాగకుండా సాయం చేయడానికి గువ్వల బాలరాజు ముందుంటాడని గుర్తుంచుకోవాలని భారత్ ను విశ్వ గురువుగా మార్చే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిది డా. సోలంకి శ్రీనివాస్ నాయక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కోశాధ్యక్షులు బండారు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మనివర్ధన్ సాగర్, మండల ఇన్చార్జి గంధం ప్రవీణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నారాయణ యాదవ్, ప్రవీణ్ గౌడ్, ఎస్టీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సభవత్ తిరుపతి నాయక్, ఏదుల మండల అధ్యక్షులు రాము యాదవ్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి సుగురు రాములు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం దుకాణాల దరఖాస్తు గడువు 23 వరకు

**- ఎక్సైజ్ సిఐ అనంతయ్య**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19(జనంసాక్షి):**
రాష్ట్రంలో మద్యం దుకాణాల దరఖాస్తు గడువును ఈ నెల 23 వరకు పొడిగిస్తూ కమిషనర్ హరికిరణ్ ఉత్తర్వులు జారీ చేశారని నారాయణపేట ఎక్సైజ్ సిఐ అనంతయ్య తెలిపారు. బీసీ బంద్, బ్యాంకులు బంద్‌లతో మద్యం షాపుకు దరఖాస్తులు వేసే ఉత్సాహ కులు రాలేకపోయామని, వారు చేస్తున్న విజ్ఞప్తి మేరకు దరఖాస్తులు స్వీకరించడానికి గడువి పెంచుతున్నట్లు కమిషనర్ పేర్కొన్నారని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కమిషనర్ పేర్కొన్నారని తెలిపారు. ఈనెల 23న కలెక్టర్ల సమక్షంలో జరగాల్సిన మద్యం షాపుల డ్రాను వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 23 వరకు మద్యం షాపులకు దరఖాస్తులను స్వీకరించనున్నామని పేర్కొ న్నారు. అలాగే ఈనెల 27వ తేదీన కలెక్టర్ల సమక్షంలో మద్యం షాపులకు డ్రాలు తీయనున్నట్లు పేర్కొన్నారు.

# జూబ్లిహిల్స్‌లో ఎస్ఆర్ రెడ్డి ఎన్నికల ప్రచారం



**నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 19(జనం సాక్షి)**
జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికలో బిఆర్ఎస్ అభ్యర్థి మాగుంట సునీత గెలుపు కోసం నారాయణపేట మాజీ ఎమ్మెల్యే జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.రాజేందర్ రెడ్డి విత్రుత ప్రచారం నిర్వహిస్తున్నారు.

ఆదివారం నియోజక వర్గంలోని రహ్మత్ నగర్ డివిజన్ పరిధిలోని 102,103 భూత్‌లలో అలాగే వినాయక్ నగర్, ఎచ్ఎఫ్ నగర్ లో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ రెడ్డి మాట్లాడుతూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ వైపే ఉన్నారని మాగంటి సునీత గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# మంచినీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తొద్దు

**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**జడ్చర్ల, అక్టోబర్ 19 (జనంసాక్షి):** మంచినీటి సరఫరా లో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మిషన్ భగీరథ సిబ్బందిని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలోని పాత బజార్ రంగనాయకుల గుట్ట వద్ద మిషన్ భగీరథ పైప్ లైన్‌లో 900 ఎంఎం జీరో వెలాసిటీ గ్యాస్ కేట్లు, (స్ప్రింగ్స్ మరమ్మత్తుల సమస్య తలెత్తడంతో గత రెండు రోజులుగా నీటి సరఫరా నిలిచి పోయిన నేపథ్యంలో ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సమస్యను సమీక్షించి తక్షణమే పరిష్కరించాలంటూ సంబంధిత అధికారులకు సూచించారు. స్పందించన సిబ్బంది ఆదివారం పైపు లైన్ వద్ద



మరమ్మతులు చేపట్టారు. జడ్చర్ల ప్రజలకు మంచినీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటా మని మిషన్ భగీరథ సిబ్బంది తెలిపారు.

## జ్యోతిర్లింగాలను దర్శించిన యువకుడు



**భూత్పూర్ (అక్టోబర్ 19):** భారతదేశాన్ని సైకిల్ పై చుట్టివచ్చి,12 జ్యోతిర్లింగాలను దర్శించుకుని తిరుగు ప్రయాణంలో సైకిల్ యాత్ర ఆదివారం భూత్పూర్ పట్టణానికి చేరుకుంది. మహబూబ్ నగర్ జిల్లా బోయ పల్లి గ్రామానికి చెందిన మల్లేష్ అనే యువకుడు సైకిల్‌పై సుదీర్ఘ భారత్ యాత్ర చేస్తూ భూత్పూర్ కు చేరిన యువకుడిని బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు మురళీధర్ గౌడ్ ఘనంగా సన్మానించారు. నిబద్ధత,ఆసక్తి ఉంటే సాధ్యంకానిది ఏది లేదనీ నిరూపించిన మల్లేష్ ఎంతోమందికి ప్రేరణగా నిలుస్తున్నాడని ఆయన కొనియాడారు.

## పొలంలో ట్రాక్టర్ ఢీకొని వ్యక్తి మృతి



**చిన్న శంకరం పేట అక్టోబర్ 19 (జనం సాక్షి) :** కామారం గ్రామంలో వరి కోత పనులు జరుగుతుండగా నిన్న సాయంత్రం నాలుగు గంటల సమయంలో వడ్ల లోడుతో ఉన్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యంగా నడపడం వలన సాలమ్మా 50 సంవత్సరాలు అనే వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నిన్న రాత్రి 8:30కు మరణించింది. ఆమె భర్త ఇందూరి సిద్దయ్య ఫిర్యాదు మేరకు ఎస్సై నారాయణ గౌడ్ కేసు నమోదు చేశారు.

## ఆలయం దగ్గర నీళ్ల ట్యాంక్ ఏర్పాటు



**గట్టు, అక్టోబర్ 19 (జనం సాక్షి)** గట్టు మండల పరిధిలోని మాచర్ల గ్రామంలో శ్రీ శ్రీ చెన్నకేశవ స్వామి శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయం దగ్గర నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేశారు. దీనికి గ్రామంలోని దాతలు సహకరించారు. అక్కడ ఆలయంలోని పూజ చేయడానికి తెల్లవారుజామున నీళ్లు ఇబ్బంది ఉన్న గ్రామస్తుల సహకారంతో దాతలు ముందుకు వచ్చి సుమారుగా 15 వేల రూపాయలు దాతలు ఇవ్వడంతో అక్కడ నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేయడమైనది దీంతో పూజారులకు నీటి సౌకర్యం ఏర్పాటు చేసినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. వారితోపాటు పైపులు నీళ్ల ట్యాంకు ఏర్పాటు చేసిన వారికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# చెల్లెమ్మ పెళ్లి కోసం యువకులు సహాయం

**మల్దకల్ అక్టోబర్ 19 (జనంసాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం మద్దెలబండ తాండ గ్రామంలో అమ్మనాన్న లేనీ అనాథ పిల్లల నలుగురులో చివరి చెల్లమ్మ పెళ్లి ఖర్చులు కోసంపెద్దతండా గ్రామ పంచాయతీలో ఉన్న గ్రామ ప్రజలు,గ్రామ యూత్ సహకారంతో ఆదివారం 83 మంది తమ వంతు సాయం చేసి మానవత్వం చాటుకున్నారు. సభ్యుల ద్వారా 26216/-రూపాయలు సహాయం చేశారు.



## అజాగ్రత్తగా టపాసులు కాల్చి.. ముప్పు తెచ్చుకోవద్దు

**జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**వనపర్తి బ్యూరో అక్టోబర్ 19 జనం సాక్షి** దీపావళి ఆనందానికి పండుగ కానీ, నిర్లక్ష్యానికి కాదని, చిన్న జాగ్రత్త, పెద్ద ప్రమాదాన్ని నివారిస్తుంది. దీపావళి పండుగను జిల్లా ప్రజలందరూ ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, పండుగ ఉత్సాహంలో భద్రతను విస్మరించకుండా ముఖ్యంగా టపాసులు కాల్చేటప్పుడు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ అన్నారు. ప్రతి ఇంటికి భద్రతా దీపం -ఎస్పీ సూచనలు పిల్లలను పెద్దల పర్యవేక్షణలోనే టపాసులు కాల్చనివ్వాలన్నారు. దీపావళి వెలుగులు మన జీవితాల్లో ఆనందాన్ని నింపాలి. కానీ, అజాగ్రత్త వల్ల చీకటి తెచ్చుకోవద్దు. భద్రతతో పండుగ జరుపుకుంటేనే నిజమైన దీపావళి సార్థకమవుతుందన్నారు. ఎస్పీ జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు సిబ్బందికి హృదయపూర్వక దీపావళి శుభాకాంక్షలు తెలిపారు.





# అలంపూర్ చౌరస్తాలో శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్

**- ప్రారంభించిన ఎమ్మెల్యే విజయుడు, కర్నూలు ఎంపీ**

**మానవపాడు, అక్టోబర్ 19 (జనం సాక్షి)** జోగులాంబ గద్వాల జిల్లా, అలంపూర్ నియోజకవర్గంలోని.. ఉండవెల్లి మండలం, అలంపూర్ చౌరస్తాలో..పుల్లూరు గ్రామానికి చెందిన వేణుగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు, ఆదివారం శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవంలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, కర్నూలు ఎంపీ నాగరాజు, చల్లా గిరిధర్ రెడ్డి, హరినాథ్ రెడ్డి లు ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొనడం జరిగింది. వీరికి కుటుంబ సభ్యులు స్వాగతం పలికారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అందరికీ దగ్గరగా సిటీ మోడల్ ల్లో ఉండే విధంగా అలంపూర్ చౌరస్తాలో శ్రీ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ కట్టించి ప్రారంభించడం చాలా బాగుందని ముఖ్య అతిథులు నాయకులు కొనియాడారు. వచ్చిన అధిక సంఖ్యలో ప్రతి ఒక్కరికి భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందని పుల్లూరు వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రేయోభి లాషులు, కుటుంబ బంధుమిత్రులు, అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# గుడేబల్లూర్ పంతిగి చంద్రశేఖర్‌కు గ్రూప్ 2 ఉద్యోగం

**- గ్రామస్తులు హర్షం**





**కృష్ణ, అక్టోబర్ 19 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామానికి చెందిన పంతిగి చంద్రశేఖర్ తం పంతిగి రెడ్డి.. గ్రూప్ 2లో ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఉద్యోగం పొందారు. పదవ తరగతి వరకు గుడేబల్లూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన విద్యార్థి అనంతరం టిటిసి మహబూబ్నగర్‌లో చదివినాడు. 2015లో పోస్టల్ జాబు, 2019లో ఎస్జీటీ టీచర్, 2025లో టు ఏఎస్ఓ ఫైనాన్స్ జాబు, నేను ఉన్నత ఉద్యోగంలో ఉండాలని నాన్న ఆశను నెరవేర్చాడు. గ్రూప్ 2 నియామక పత్రాన్ని అందుకున్న పంతిగి చంద్రశేఖర్ కు గ్రామంలో తొలి గెజిటెడ్ అధికారిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా గ్రామస్తులు కుటుంబ సభ్యులు, స్నేహితులు, హర్షం వ్యక్తం చేస్తూ శుభాభినందనలు తెలిపారు. శిల్పకల వెదిక హైదరాబాద్‌లో ఆర్థిక శాఖ అధికారి రవి చేతుల మీదుగా చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు.



# శ్రీవారి సన్నిధిలో సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్

**వెల్దండ అక్టోబర్ 19 (జనంసాక్షి) :**
సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ పుట్టినరోజు సందర్భంగా తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని ఆదివారం సింగల్ విండో డైరెక్టర్ వెంకటయ్య గౌడ్ దర్శించుకొని స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ పాలనలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని శ్రీవారిని వేడుకున్నట్లు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ తెలిపారు.

# శాస్త్రోక్తంగా.. అంకురార్పణం



**గట్టు, అక్టోబర్ 19 (జనం సాక్షి)**
కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో కొలువుదీరిన పాగుంట శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామివారి అంకురార్పణ కార్యక్రమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా అదివారం వేదపండితుల ఆధ్వర్యంలో స్వామి వారికి విష్ణు సహస్రనామ పారాయణం, యాగశాల ప్రవేశం నిర్వహించి అనంతర అంకురారోహణ కార్యక్రమాల నిర్వహించి బ్రహ్మోత్సవాలను ప్రారంభించారు.

# జిల్లా ప్రజలకు దీపావళి పండుగ శుభాకాంక్షలు

**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు**

**గద్వాల నడిగడ్డ,అక్టోబర్ 19 (జనం సాక్షి):**
జోగుళాంబ గద్వాల జిల్లా ప్రజలందరికీ జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. దీపావళి ఆనందం, వెలుగుల పండుగగా ప్రజలు సంతోషంగా జరుపుకోవాలని, బాణసంచా కాల్చేటప్పుడు తప్పనిసరిగా భద్రతా జాగ్రత్తలు పాటించాలి అని సూచించారు. చిన్నారులు,యువత తల్లిదండ్రుల పర్యవేక్షణలోనే బాణసంచా కాల్చాలని తెలిపారు. పండుగ సందర్భంగా ప్రమాదకరమైన బాణసంచా వాడకూడదని సూచించారు. ప్రజల భద్రత కోసం జిల్లా వ్యాప్తంగా పోలీసులు విధులు చేపట్టనున్నారని ఎస్పీ తెలిపారు. దీపావళి సందర్భంగా శాంతి,సౌహార్ద్ర వాతావరణం నెలకొనాలనీ,కుటుంబ సభ్యులతో సురక్షితంగా పండుగను జరుపుకోవాలని జిల్లా ఎస్పీ ఆకాంక్షించారు.




# ఘనంగా జనహృదయనేత కాంగ్రెస్ పార్టీ నాయకులు

## సింగిల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు






**వెల్దండ అక్టోబర్ 19 (జనంసాక్షి) :**
వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ యువ నాయకుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగల్ విండో డైరెక్టర్ మట్ట వెంకటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ నాయకులు అభిమానులు కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యకర్తలు కేక్ ఒకరికొకరు తినిపించుకొని యూత్ నాయకులు అభిమానులకు పార్టీ నాయకులకు కేక్ పంచిపెట్టారు. పెద్ద ఎత్తున బాణసంచా కాల్చి సంబరాలు చేశారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొయ్యల పుల్లయ్య, ఎండి రషీద్, గుద్దేటి కిష్టాల్, పురుషోత్తం చారి, సత్తూరి ప్రసాద్, కార్డ్ రామ్ నాయక్, మారేపల్లి శ్రీను ,రేవెల్లి రాజు దాసరి మహేష్ ఈదులపల్లి రాజు గంగ పోగు ఆంజనేయులు ఈదులపల్లి,ఆనంద్ చంద్రశేఖర్ మట్ట భరత్ గౌడ్ మట్ట శివ పుట్ట శివ ఎండి సమీర్ ఎండి ఖాదర్ పర్వతాలు కుమార్ శ్రీకాంత్ మల్లేష్ వెంకటేష్ జంగిలి ఆనంద్ గోరేటి భరత్ బీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం ఉన్నంత వరకు బిజెపిలోనే..

**- మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు**

**- విశ్వ గురువు నరేంద్ర మోడీకి అండగా ఉంటా**
**- నాకు బాల్యం నుండే దైవభక్తి జాతీయ భావాలపై మక్కువ**
**- 14 నియోజకవర్గాల్లో బిజెపి జెండా ఎగరడమే తన లక్ష్యం**



**రేవల్లి, అక్టోబర్ 19 (జనంసాక్షి)**
రేవల్లి మండలంలోని పాత తండా గ్రామంలో సభావత్ బాలు నాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో శ్రీను నాయక్, శివ నాయక్ నేతృత్వంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో వందమంది మహిళలు, యువకులకు మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు కండువా కప్పి బీజేపీ పార్టీలోకి ఆహ్వానించారు. గ్రామంలో నూతన బిజెపి జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు గువ్వల బాలరాజు మాట్లాడుతూ నాకు జన్మనిచ్చిన ప్రాంతం వనపర్తి అయితే రాజకీయంగా పునర్జన్మ నిచ్చింది అచ్చంపేట అని అన్నారు. చదువు, వ్యాపారం, రాజకీయాలు అన్నీ కూడా బాల్యం నుండి పోరాటాల ద్వారానే సాధించానని, వ్యాపారంలో సంపాదించిన సొంత ఆస్తిని తెలంగాణ ఉద్యమ సమయంలో మంచినీళ్లలా ఖర్చు చేశానని, తెలంగాణ ఏర్పాటు తర్వాత పోరాట ఫలితంగానే పరిచయం లేని అచ్చంపేటలో రెండు పర్యాయాలు శాసనసభ్యుని గా సేవ చేశానని, బాల్యం నుండే దైవభక్తి, జాతీయ భావాలు మెండుగా కలిగిన నేను ఆర్ఎస్ఎస్ శాఖకు వెళ్లే వాడినని కరాటే మాస్టర్ గా ఎందరో యువకులకు ఉచితంగా కరాటే నేర్పించానని పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు మారుపేరైన కాంగ్రెస్ పార్టీ ప దళితులు గిరిజనులు ఆదివాసులకు బిజెపి పార్టీ వ్యతిరేకమని ప్రచారం చేస్తూ ఆ వర్గాలను బిజెపికి దూరం చేశారని వాస్తవానికి ఆర్ఎస్ఎస్, బిజెపి లో కుల పట్టింపు లేదని ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి నాయకులు చూపించిన ఆదరాభిమానాలు నిదర్శనమని, ఒక్క అవినీతి మరక లేకుండా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ లాంటి నాయకుడు మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి మూడు పర్యాయాలు ప్రధానమంత్రి మరియు ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కుటుంబీకులు సాధారణ జీవితం గడుపుతున్నారని స్థానిక ఎన్నికల్లో మా తండ్రి గారిని నిలబెట్టమని జిల్లా బిజెపి నాయకులు అడగడం జరిగిందని కానీ నా లక్ష్యం నా సిద్ధాంతం ప్రకారం వయసు మీద పడిన మా తండ్రిని నిలబెట్టే అవకాశం లేదని తేల్చి చెప్పి తప్పకుండా గోపాల్పేటలో బిజెపి అభ్యర్థిని జడ్పిటిసి గెలిపించి చూపెడదామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. నా ఒంట్లో చివరి రక్తపు బొట్టు ఉన్నంతవరకు కంటంలో ప్రాణం ఉన్నంతవరకు బిజెపి పార్టీని కాషాయ కండువాను విడిచిపెట్టే అవకాశం లేదని అన్ని వర్గాలను ఏకం చేసి వనపర్తి కాదు ఉమ్మడి జిల్లాలోని 14 నియోజక వర్గాల్లో బిజెపి జెండా ఎగురవేయడం లక్ష్యంగా పెట్టుకున్నానని అవసరమైతే రెండు మూడు పర్యాయాలు పోటీ చేయకుండా పార్టీ సేవ చేస్తానని అచ్చంపేట నియోజకవర్గంలో కేటీఆర్ మీటింగ్ పెడితే అక్కడ నాయకులు మాలో ఒకరిని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటిస్తారని ఆశపడ్డారని కానీ డబ్బున్న ఒక పక్క నియోజకవర్గ నాయకుడిని అచ్చంపేటకు నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించి వారి ఆశలపై నీళ్లు చల్లారని గువ్వల బాలరాజ్ తప్పు చేసి ఉంటే ఆ సమావేశంలో కేటీఆర్ ఒక్క మాట కూడా అనలేదని గువ్వల బాలరాజ్ క్యారెక్టర్ ఎలాంటిదో ఇప్పటికైనా నా పైన విమర్శ చేస్తున్న నాయకులు తెలుసుకోవాలని పుట్టిన గడ్డకు సేవ చేయాలనే ఉద్దేశంతోనే దైవభక్తి జాతీయ భవన్ కలిగిన నేను బిజెపిలో పార్టీలో చేరడం జరిగిందని 24 గంటలు ఏ క్షణమైనా ఫోను చేస్తే లేదా ఆపదని తెలిస్తే క్షణమాగకుండా సాయం చేయడానికి గువ్వల బాలరాజు ముందుంటాడని గుర్తుంచుకోవాలని భారత్ ను విశ్వ గురువుగా మార్చే ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిది డా. సోలంకి శ్రీనివాస్ నాయక్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ రాకాసి లోకనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ వెంకటేశ్వర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దిరాజు, కోశాధ్యక్షులు బండారు కుమారస్వామి, జిల్లా కార్యదర్శి మనివర్ధన్ సాగర్, మండల ఇన్చార్జి గంధం ప్రవీణ్ కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు నారాయణ యాదవ్, ప్రవీణ్ గౌడ్, ఎస్టీ మోర్చా మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి సభవత్ తిరుపతి నాయక్, ఏదుల మండల అధ్యక్షులు రాము యాదవ్, పట్టణ మాజీ ప్రధాన కార్యదర్శి రాములు తదితరులు పాల్గొన్నారు.







# చీకటి వెలుగుల రంగేళి..!

- జిల్లా వ్యాప్తంగా దీపావళి సందడి
- లక్ష్మీ పూజకు సిద్ధమైన ఆలయాలు, వ్యాపారస్తులు
- జోరుగా బాణసంచా విక్రయాలు
- దుకాణాలపై కొరవడిన తనిఖీలు
- అత్యధిక రేట్లతో, బిల్లులు లేకుండా బాణసంచా అమ్మకాలు
- మధ్య తరగతి వర్గాలకు అందుబాటులో లేని ధరలు
- సిండికేటుగా మారిన వ్యాపారులు
- మామ్మూళ్ల మత్తులో పట్టించుకోని అధికారులు
- పన్ను రూపంలో ఆదాయం కోల్పోతున్న ప్రభుత్వం



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 19 (జనం సాక్షి)**
చీకటి వెలుగుల రంగేళి.. జీవితమే ఒక దీపావళి అన్న సినీ కవి మాటలు అక్షర సత్యాలయ్యాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే దీపావళిని సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా సోమవారం నిర్వహించుకునేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే పండుగ సందడితో ఊరూవాడ కొత్త శోభను సంతరించుకున్నాయి. లోగిళ్లలో దీపాలు వెలిగించి, చీకట్లు పారదోలేందుకు అవసర మైన ప్రమిదలను సమకూర్చుకున్నారు. ఇక చిన్నారులకు ఇష్టమైన బాణాసంచా, పూజా సామగ్రి కొనుగోళ్లతో జిల్లా కేంద్రంతో పాటు, ప్రధాన పట్టణాల్లోని రహదారులు జనసందోహంతో కిక్కిరిసాయి.
శ్రీకృష్ణుడు సత్యభామ సహకారంతో నరకాసురుడిని వధించాడు. కనుక ప్రజలు ఆనందంతో మరుసటిరోజు దీపావళి సంబరం చేసుకుంటారని ఒక కథనం. లంకలో రావణుడ్ని సంహరించి రాముడు సీతాసమేతంగా అయోధ్యకు తిరుగువచ్చినప్పుడు ప్రజల ఆనందంతో ఈ పండుగ చేస్తారని మరోకథనం. ఉత్తారాధి వ్యాపారులు దీపావళి రోజున కొత్త సంవత్సరంగా పాటిస్తారు. ఈరోజు లక్ష్మీదేవికి పూజచేసి కొత్తఖాతాపుస్తకాలు తెరుస్తారు. దీపాలను వెలిగించి కుటుంబసమేతంగా ఆనందంగా గడుపుతా రు. ఇది ఇంకో కథనం.



**దీపాలంకరణ, లక్ష్మీపూజలు...**
దీప జ్యోతిని పరబ్రహ్మ స్వరూపంగా, మనోవికాసానికి అనందానికి, నవ్వులకు, సద్గుణ సంపత్తికి నిదర్శనంగా బావిస్తారు. ఆశ్వీయుజ బహుళ చతుర్దశ నుంచి కార్తీక మాసమంతా సంధ్యాసమయంలో దీపాలు వెలిగిస్తారు. దీపావళికు మహా లక్ష్మి పూజను జరుపుతారు. పూర్వం దుర్వాస మహర్షి దేవేంద్రుడి అతిథ్యానికి సంతోషించి ఒక మహిమాన్వితమైన హారాన్ని ప్రసాదిస్తారు. ఇంద్రుడు దానిని తిరస్కార భావంతో ఐరావతం అనే ఏనుగు మెడలో వేస్తాడు. అది హారాన్ని కాలితో తొక్కేస్తోంది. అది చూసిన దుర్వాసుడు ఆగ్రహం చెంది దేవేంద్రుడిని శపిస్తాడు. తత్ఫలితంగా దేవేంద్రుడు రాజ్యలను కో ల్పోయి సర్వసంపదలు పోగొట్టుకుంటాడు. దిక్కుతోచని స్థితిలో శ్రీహరిని ప్రార్థిస్తాడు. దీంతో ఒక జ్యోతిని వెలిగించి దానిని శ్రీమహాలక్ష్మి స్వరూపంగా తలచి పూజించమని దేవేంద్రుడికి శ్రీమహావిష్ణు సూచిస్తారు. దీనికి తృప్తి చెందిన లక్ష్మీదేవి అనుగ్రహంతో తిరిగి త్రిలోకాధిపత్యాన్ని సర్వ సంపదలు పొందాడని పురణాలు చెబుతున్నాయి. ఈ సమయం లోనే త్రికరణ శుద్ధిగా ఆచరించే భక్తులకు వారి అభిష్టాలకు అనుగుణంగా మోక్షలక్ష్మిగా, విజయాన్ని ఆకాండచేవారికి విజయలక్ష్మిగా, విద్యార్థులు ఆరాధిస్తే విద్యాలక్ష్మి గా, ఐశ్వర్యం కోరి ఆరాధిస్తే ధనలక్ష్మిగా, సమస్తకోరికలు నేరవేర్చే వరలక్ష్మిగా ప్రస స్నమంతమవుతానని చెప్పినట్టు పురణాల ద్వారా తెలుస్తుంది. దీపావళి రోజున మహా లక్ష్మిని పూజించేవారికి సంపదలు కలుగుతాయని నమ్మకం.

**స్వీట్.. దీపావళి...**
దీ పాదళి... చీకటి తెరలు చీల్చుకుంటూ వెలుగుల దిశగా నడిపించే పండుగ టపాసుల సందడితో చిన్నారులు, ఆనందోత్సాహాలతో యువత, ముగ్గులు, ముచ్చట్లతో మగువలు. ఇలా అందరూ కలిసి రంగు రంగుల దీపాలంకరణలతో ఇళ్లను ముస్తాబులు చేస్తారు. కాకర పువ్వత్తుల చిటపటలు తారాజువ్వల మిలమిలలు. టపాకాయల మోతలు, రివ్వున ఎగురుతూ ఆకాశాన్ని తాకే తారాజువ్వులు, ఇలాంటి వెలుగులు ఎన్ని ఉన్నా మిఠాయిలు రుచి చూడనిదే పండగ పూర్తి కాదు. ఇంటి చుట్టుపక్కల వారికి బందుమిత్రులకు స్వీట్లతో ఆనందాన్ని పంచుకోవడం సంప్రదాయంగా స్థిరపడింది. దీపావళిని పురస్కరించుకుని జిల్లాలోని పట్టణాలలో

**మిఠాయి దుకాణాలు ప్రత్యేక స్వీట్లతో నిండిపోతున్నాయి..**
సంప్రదాయ తెలుగింట అరిసెలు, గజ్జికాయలు, బూందీ లడ్డులు, బొబ్బట్లు, రవ్వలడ్డు నోరూరించే గులాబ్ జాం, చక్కెర పొంగలి, మైసూర్పాట్లు, కొబ్బరి లడ్డులు బాదం హల్వా ఇంకా ఇతర ఉత్తరాది సీట్లు మొదలైన వాటిని, ఆర్డర్ల పై తయారు చేయడానికి సిద్ధమయ్యారు. టపాకాయలతో పాటు మిఠాయిలను గిఫ్ట్ ప్యాకెట్లుగా ఇచ్చేవారికి అందుబాటు ధరలలో సిద్ధం చేస్తున్నామని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. అన్ని రకాల మిఠాయిలతో కేజి, అరకేజీ, పావుకేజి పరిణామాల్లో ప్యాకింగ్ లో తయారు చేశామని వ్యాపారులు తెలిపారు.

**జోరుగా అక్రమ వ్యాపారం...**
చైనా నుంచి టపాసులు దిగుమతిని ప్రభుత్వం నిషేధించింది. అయితే, కొంతమంది వ్యాపారులు ఆక్ర మంగా చైనా టపాసులు దిగుమతి చేసుకొని వ్యాపారం సాగిస్తున్నాట్లు తెలుస్తోంది. జిల్లాలోని పట్టణాలలో బానసంచా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి టపాసుల ధరలను అమాంతం పెంచినట్లు కొనుగోలుదారులు ఆరోపిస్తున్నారు. నియంత్రించాల్సిన సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని కొనుగోడు దారులు మండిపడుతున్నారు.

**టపాసులు వద్దు.. సంతోషాలు ముద్దు.. : డాక్టర్ కృష్ణమూర్తి, సంగారెడ్డి**



దీపావళి నాడు కాల్చే టపాసులతో పర్యా పరణం తీవ్రంగా దెబ్బతింటుంది. దానికి తోడు కొందరిలో అనారోగ్య సమస్యలు తలెత్తు తాయి. టపాసుల కారణంగా వాయు, శబ్ద కాలుష్యాలు ఏర్ప డుతున్నారు. టపాసుల నుంచి వచ్చే పొగతో ఆస్మా రోగులు ఇబ్బందులు పడ తారు. అధిక శబ్దం చేసే టపాసులు కారణంగా గుండెజబ్బుల రోగులు, పసిపిల్లలు, వృద్ధులు ప్రమాదాన్ని ఎదుర్కొంటారు. పర్యా వరణ హితాన్ని కోరే వారు టపాసులను కాలకుండా ఉంటేనే మంచిది. ప్రతి ఏటా ఎంతో మందికి గాయాలు అవడం చూస్తుంటాం. కాల్చే సమయంలో నిర్లక్ష్యం వహించడం వల్ల ఆలా జరుగుతుంది. దీపకాంతుల శోభ.. శబ్దం చేయని టపాసులు, వివిధ కార్యక్రమాలతో సంతోషంగా గడిపే పండుగను ఆస్వాదించవచ్చు.

**జాగ్రత్తలతో ప్రమాదాలు దూరం...**

- వినియోగదారులు నాణ్యమైన బ్రాండెడ్ టపాసులు మాత్రమే కొనుగోలు చేయాలి.
- పైకి ఎగిరే టపాసులు, రాకెట్లు గడ్డి కుప్పలు, పూరిగుడి సెలకు దూరంగా కాల్చాలి.
- గాలి వీచే దిశ గుర్తించి నిప్పు రవ్వలు కంటిలోకి శరీరంపైకి రాకుండా చూసుకోవాలి.
- బాణాసంచా కాల్చేటప్పుడు చెప్పులు, బూట్లు ధరించాలి.
- పెద్దలు లేకుండా పిల్లలు బాణసంచా కాల్చకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.
- సరిగ్గా కాలనీ వాటిని మళ్లీ వెలిగించడం, ఊదడం వంటివి చేయరాదు.
- బాణసంతా కాల్చేటప్పుడు ఇంటి తలుపులు, కిటకీలు, వెంటిలీటర్లు మూసేయాలి.
- బాణసంచాను రాత్రి 10 గంటలలోపే కార్చాలి.
తక్కువ శబ్దం వచ్చే టపాసులను ఎంచుకోవాలి.
- బాంబులు, వేగంగా మండే స్వభావం ఉండే మందు గుండు సామగ్రి ఇళ్లల్లో నిల్వ చేయరాదు.
- కిరోసిన్, గ్యాస్ వంట చేసే గదుల్లో ముందు గుండు సామగ్రి ఉంచరాదు.
- పేలుడు పదార్థాలను పిల్లలకు దూరంగా ఉంచాలి.
- బాణసంతా కాల్చేచోట అందుబాటులో నీరు, ఇసుక నిల్వ చేసుకోవాలి.